

2లో

## షిర్డీ సాయి నాధుని ఆశీస్సులు అందుకున్న మాజీమంత్రి శిద్దా దంపతులు


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 02 గురువారం సంపుటి : 27 సంచిక : 242


## నూతన తారు రోడ్డును ప్రారంభించిన ఎంపీ.., మాగుంట ఎమ్మెల్యే కేపీ






అగ్ని న్యూస్,తర్లుపాడు: మార్కాపురం నియోజకవర్గంలోని తర్లుపాడు మండలం గోరు గుంతలపాడు నుండి సూరేపల్లి,కేతగుడిపి, తుమ్మల చెరువు నుండి చెన్నారెడ్డిపల్లి వరకు 7కోట్ల 19 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన తారు రోడ్డును శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి తో కలసి చెన్నారెడ్డి పల్లి లో పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బా రెడ్డి,జెడ్పీటీసీ ఇందిరా హనుమారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు

2లో

### తెలుగు వారి కోసం బలిదానం చేసిన

# పొట్టి శ్రీరాములు

- మునిసిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల







2లో

### అగ్ని ప్రమాదంలో చెంచు మహిళకు

# తీవ్ర గాయాలు





అగ్ని న్యూస్, మార్కాపురం: అగ్ని ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని పెద్దనాగులవరంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పెద్దనాగులవరం గ్రామానికి చెందిన దాసరి గురువయ్య భార్య నాగమ్మ బుధ వారం మధ్యాహ్నం అన్నం వండుతున్న సమయంలో నిప్పురవ్వలు గుడిసెకు అంటుకు న్నాయి . ఈ ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు నాగమ్మను గుడిసెలోంచి

2లో

## షిర్డీ సాయి నాధుని ఆశీస్సులు అందుకున్న మాజీమంత్రి శిద్దా దంపతులు

అగ్ని న్యూస్, ఒంగోలు: మహారాష్ట్ర లోని షిర్డీ పుణ్య క్షేత్రంలోని షిర్డీ సాయినాధుని, ఏపి రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు,టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ దంపతులుబుధవారం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. వీరికి షిర్డీ సాయి సంస్థాన్ ప్రతినిధులు ,షిర్డీ సాయి బాబా మందిరంలో సాయి నాధుని ధూప హారతి సేవలో పాల్గొని బాబా దర్శనం చేయించారు. సాయి బాబా సంస్థాన్ అధికారులు శిద్దా రాఘవరావు దంపతులను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు షిర్డీ సాయి సంస్థాన్ కు రూ అయిదు లక్షల విరాళాన్ని ఆలయ అధికారులకు అందచేశారు. అనంతరం షిర్డీ సంస్థాన్ అధికారులు శిద్దా రాఘవరావు దంపతులకు,శిద్దా సుధీర్ కుమార్ దంపతులకు, మన్యం ఫణికుమార్ దంపతులకు, సాయి బాబా ప్రసాదాలు అందచేసి శాలువతో సత్కరించారు.

### నూతన తారు రోడ్డును ప్రారంభించిన ఎంపీ.., మాగుంట ఎమ్మెల్యే కేపీ

మురారి వెంకటేశ్వర్లు,సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,జెసిఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దూదేకుల పెద్ద మస్తాన్, కలుజువ్వలపాడు సర్పంచ్ శిఖామని, గొల్లపల్లి సర్పంచ్ ఎక్కంటి రామిరెడ్డి, సీతానాగులవరం సర్పంచ్ తాటికొండ ఆంజనేయులు, మీర్జపేట సర్పంచ్ దర్బాసుల మస్తానయ్య, మీర్జపేట ఎంపీటీసీ దేవి రెడ్డి పార్వతి రమేష్ రెడ్డి,కుందురు శ్రీకాంత్ రెడ్డి కోప్షన్ అక్బర్ వలి, మండలంలోని వైస్ సర్పంచ్ లు,ఎంపీటీసీలు,కోఆప్షన్ సభ్యులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో చెంచు మహిళకు తీవ్ర గాయాలు

బయటికి తీశారు. సర్పంచ్ వీరబాబు రమణయ్య,అగ్ని మాపక సిబ్బందికి సమాచారం చేరవేశారు.దాంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. నాగమ్మను స్థానికులు ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.కాగా అగ్ని ప్రమాదంలో సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది అని స్థానికులు తెలిపారు.

## తెలుగు వారి కోసం బలిదానం చేసిన పొట్టి శ్రీరాములు

అగ్ని న్యూస్, మార్కాపురం: తెలుగు భాష మాది వారికి ఒక రాష్ట్రం ఉండాలని భావించి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బలిదానం చేసిన స్వర్గీయ పొట్టి శ్రీరాములు జీవితం మనందరికీ గర్వకారణం అని మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అన్నారు. బుధవారం పుర ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలర్పించిన మహనీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు అని గుర్తు చేశారు. ఆ మహనీయుని స్మరించుకుంటూ మున్సిపాలిటీ ఆవరణలోని పోటీ శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్లు బుశ్శెట్టి నాగేశ్వరరావు, కొత్త కృష్ణ, సిరాజ్, షెక్షావలి, ఇంఛార్జిలు ఉత్తమ్, దాసరి వెంకటేశ్వర్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## స్తంభాలపై ఉన్న విద్యుత్ తీగల చోరి



అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలం లోని తంబళ్లపల్లి గ్రామ సమీపంలోని ఓ పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పొలంలో బోరు కోసం స్తంభాలపై ఏర్పాటు చేసిన విద్యుత్ తీగను అపహరించారు.ఇటీవలే నీటి బోరు కోసం విద్యుత్ తీగలు ఏర్పాటు చేశామని రైతు తెలిపాడు.ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్ తీగలు చోరీ చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ తీగలు చోరీకి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత రైతు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అమ్మ ఆశ్రమం లో అన్నదానం




అగ్ని న్యూస్,గిద్దలూరు : పట్టణం సమీపంలోని కొంగలవీడు రోడ్డు లో ఉన్న పురాతన వెంకటేశ్వర స్వామి గుడి నూతన అయ్యప్ప స్వామి గుడి పక్కన గత 30 సంవత్సరాల నుండి వృద్ధులకు సేవలుఅందిస్తున్న సిరిగిరి తిరుపతమ్మ ఆధ్వర్యంలో నడుస్తున్న అమ్మ ఆశ్రమం నందు దుగ్గా రాజశేఖర్ రెడ్డి మాట సహకారంతో గిద్దలూరు పట్టణం బందెల దొడ్డి బజారుకు చెందిన ముక్కర నెమిల్ రెడ్డి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని ముక్కర లక్షుమ్మ, కుమారుడు ముక్కర శివారెడ్డి ఆర్థిక సహాయసహకారాలతో బుధవారం వృద్దులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. అమ్మ ఆశ్రమానికి అవసరమైన నిత్యావసర సరుకులు ఆశ్రమానికి దుగ్గా రాజశేఖర్ రెడ్డి హెల్త్ సూపర్వైజర్, గిరిదర్ విశాలాంధ్ర విలేకరి ,రాచర్ల అంకయ్య, శివకాశి రెడ్డి, కృష్ణారెడ్డి ,వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి కి అందజేశారు. అమ్మ ఆశ్రమానికి నిత్యవసర సరుకులు అందించిన పెద్దలు అందరూ వృద్ధులకు రుచికరమైన భోజనం వడ్డించి వారు అందరూ కూడా సహ పంక్తి భోజనం చేశారు.దుగ్గా రాజశేఖర్ రెడ్డి ,శివకాశిరెడ్డి ,అంకయ్య మాట్లాడుతూ చక్కటి వసతి కలిగిన అమ్మ ఆశ్రమంలో భోజనంచేయటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అమ్మ ఆశ్రమానికి అవసరమైనప్పుడు ఇతరులతోటి ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అమ్మ ఆశ్రమము వృద్ధాశ్రమంలాగా లేదు బహు కుటుంబం లాగా ఉందన్నారు. అందరితో కలిసి భోజనం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎవరైనా పుట్టినరోజులు, పెళ్లిరోజులు తల్లిదండ్రులజ్ఞాపకార్థం ఇతరత్రా శుభకార్యాలు జరిగినప్పుడు అమ్మ ఆశ్రమం లాంటి వృద్ధులకు వృద్ధులు ఉండే చోట భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లయితే ఆ వృద్ధులు ఆశీర్వదించే ఆశీర్వాదమే మనకు చాలా గొప్పదని, శ్రీ రామ రక్ష అని అన్నారు.

## జిల్లా సదస్సును జయప్రదం చేయండి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్



అగ్ని న్యూస్,త్రిపురాంతకం:ఈనెల 3న మార్కాపురం పట్టణంలోని పులసుబ్బయ్య భవనంలో జరగనున్న జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఏ పి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి శ్రీనివాస్ కోరారు.మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల పునఃపంపిణీ పై కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్,ప్రకాశం జిల్లా భవిష్యత్,పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ నికర జలాల పంపిణీ,నిర్వాసితుల సమస్యల పరిష్కారానికై ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కారక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా సెల్ చైర్మన్ తులసీ రెడ్డి, రాయలసీమ నీటి పారుదల రంగ నిపుణులు దశరథ్ రామిరెడ్డి,మార్కాపురం మాజీ ఎమ్మెల్యే నారాయణ ఒడ్డి,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య,జిల్లా కార్యదర్శి హనీఫ్,యం యల్ నారాయణ పాల్గొననున్నట్లు అయన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ నయీం బెగ్, ఎన్ ఎస్ పి శాఖ కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు

- ఎడిఎ బాలాజీ నాయక్



అగ్ని న్యూస్, గిద్దలూరు: రైతులు యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు గడించవచ్చని వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ తెలిపారు.మండలంలోని గడికోట రైతు భరోసా కేంద్రం లో డా. వై. యస్.ఆర్ పొలంబడి శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడి తో ఎక్కువ నికర ఆదాయం,నాణ్యమైన దిగుబడి పొందుట గురించి యాజమాన్య పద్ధతులు రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర యాజమాన్య పద్ధతులు, మిత్ర పురుగుల సంరక్షణ,సస్య రక్షణ పద్ధతులు గురించి రైతులకు వివరించారు. ప్రస్తుతం వరి పంటలో అక్కడక్కడ అగ్గి తెగులు గమనించడం జరిగింది.ఈ తెగులు నివారణ కు ఐసోప్రోథయోలిన్ 40శాతం (ఫ్యుజివన్) ఎకరాకు 400 మి. లీ పిచికారీ చేసిన యెడల సమర్ధవంతంగా అరికట్టవచ్చని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పేదల వ్యవసాయ భూములకు పట్టాలు ఇవ్వాలి

## - కాంగ్రెస్ పార్టీ డిమాండ్



అగ్నిన్యూస్ ,తర్లుపాడు: మండలంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు గత తెలుగుదేశ ప్రభుత్వంలో నేటి వైసిపి ప్రభుత్వంలో కబ్జా అయ్యాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు.ఆక్రమించుకున్న వ్యవసాయ భూముల్ని పేదలకు పట్టాలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సైదా, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు గాలి వెంకటరామిరెడ్డిలు డిమాండ్ చేశారు.బుధవారం తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా లో వారు మాట్లాడుతూ తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని, ఆ భూముల్ని పేదలకు పంచకుండా అధికార,ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు వాటాలు వేసుకొని పంచుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో దేశంలో భూమిలేని పేదలు అందరికీ ఒక కుటుంబానికి 5 ఎకరాలు చొప్పున భూ పంపిణీచేసినట్లు తెలిపారు.ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని షేక్ సైదా ,వెంకటరామిరెడ్డిలు అన్నారు.పేదలందరికీ భూములు పంచే వరకు కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడుతుందని, కబ్జాదారుల కోరల నుండి వ్యవసాయ భూములు విడిపించి పేదలకు భూములు పంచేవరకు కాంగ్రెస్ పార్టీ విశ్రమించబోదని వారన్నారు. ముఖ్యంగా అధికారులు వైకాపా తొత్తులుగా కొమ్ముకాస్తున్నారని,వారి అధికార దాహానికి తలొగ్గుతున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు.అందుకే పేదలకు దక్కవలసిన భూములు వందల ఎకరాలు ఆక్రమించినప్పటికీ,కనీస చర్యలు తీసుకోవడానికి సైతం వెనకాడుతున్నారని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జా కోరుల నుండి ప్రభుత్వ భూములను విడిపించి, అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి కి సుమారు 100 మంది కలుజువ్వలపాడు కుచెందిన మహిళలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొగ్గు వెంకటరామిరెడ్డి, షేక్ మీరావాలి, పిన్ని బోయిన కొండలు, అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, మఠం గాలి లింగం, కుందూరు అల్లూరమ్మ, అన్నపురెడ్డి రాజేశ్వరి, షేక్ ఖాసింబి తదితరులు పాల్గొన్నారు.



# వర్షం కోసం అభిషేకాలు

అగ్ని న్యూస్, గిద్దలూరు: వర్షాలు కురవాలని గిద్దలూరు పట్టణంలోని శర్మా వీధిలో గలశ్రీ జువ్విళ్ళబావి వినాయక దేవస్థానం లో 108 బిందెల నీటితో అభిషేకము నిర్వహించారు.అనంతరంప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్నిన్యూస్ The Power Of Truth

02 గురువారం,నవంబర్ 2023

## పొట్టిశ్రీరాములు కి ఘన నివాళి అర్పించిన

# బీజేపీ నాయకులు




అగ్నిన్యూస్, గిద్దలూరు: ఆంధ్ర రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి పట్టణ బీజేపీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు భవనాసి వెంకటరామాంజనేయులు,జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పురి శ్రీనివాసులు , నియోజక వర్గ అన్నయోజన ఇంఛార్జి కమలపాటి చంద్ర మోహన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం అసువులు బాసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కీర్తించారు.రాష్ట్ర అవతరణ కోసం ఆయన బలిదానం అయ్యారని వారు గుర్తు చేశారు.

## ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా

# పొట్టి శ్రీరాములు కు నివాళి




అగ్ని న్యూస్, మార్కాపురం: ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవమును పురస్కరించుకొని మార్కాపురం వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో రాచపూడి పుల్లయ్య ధర్మ సత్రము నందు అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళి అర్పించారు. ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసి ఆంధ్ర రాష్ట్రమును సాదించిన ఆర్యవైశ్య ముద్దు బిడ్డ పొట్టి శ్రీరాములు అని వాసవి విజన్ నాయకులు పేర్కొన్నారు. అలాగే జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహమునకు పూలమాలలు సమర్పించి,నివాళులు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్ గుర్రం రామారావు, సెక్రటరి పెసల సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ లింగం పూర్ణచంద్రరావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్) దేసు వెంకట ప్రసాదరావు, జోన్ చైర్ పర్సన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు, వాసవియన్ పోలిశెట్టి హనుమంతరావులు పాల్గొన్నారు.

# పంట పొలాలు పరిశీలించిన బీజేపీ నాయకులు




## - రైతు ఇబ్బందులు ప్రభుత్వానికి నివేదిస్తాం

అగ్ని న్యూస్, మార్కాపురం: జిల్లా లోని దర్శి ప్రాంతంలోని వెంకటాపురం,కుంచెపల్లి, రాజంపల్లి తదితర గ్రామాల్లోని పంట పొలాల్లో బుధవారం బీజేపీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతోనే రైతుల వద్ద సమస్యల వివరాలు తెలుసుకోవడం జరిగింది అని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, వెంకట రమణ లు తెలిపారు.ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన పంటల గురించి రైతులతో మాట్లాడారు.ఒంగోలు జిల్లాలో మేజర్ పంటలు పొగాకు, శనగ, పత్తి ,మిర్చి పంటలు సాగు చేయడం జరిగిందని,ఇందులో పత్తి, శనగ ,పొగాకు వర్షాధార పంటలు అని రైతులు, బీజేపీ నాయకులతో అన్నారు. గతంలో కురిసిన వర్షానికి ఈ పంటలు వేయడం జరిగిందని,కానీ తర్వాత వర్షాలు లేకపోవడం వల్ల ఈ పంటలు ఎండిపోయినవి అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరలా పొగాకు రెండోసారి సాగు చేయటానికి పొలమును దుక్కి దున్ని పెట్టినామని, వర్షం లేకపోవడం వలన పంటలు వేయటానికి కూడా ఆశాజనకంగా వాతావరణం లేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.మొదటిసారి వేసిన పంటకి ఎకరాకి 15,000 పైగా నష్టం వచ్చిందని,రెండోసారి వేయటానికి రైతులు భయపడుతున్నారు అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.బోర్ల కింద మిర్చి సాగు చేసిన రైతులు వర్షం లేకపోవడం వల్ల బోర్లు ఎండిపోయి మిర్చి కూడా ఎండిపోవడం జరిగిందని అన్నారు.ఇంకా కంది ,మినుము ,బొబ్బర్లు కొన్ని ప్రాంతాలలో సాగు చేయడం జరిగిందని,అవి కూడా వర్షాధార పంటలని,వర్షం లేనందువలన అవి ఎండిపోయినవి కనుక రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అంచనా వేసి రైతులకు అందించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఉన్నం శ్రీనివాసులు ,జిల్లా ప్రధాన కార్యదర్శి కూకట్ల నాగేశ్వరరావు, దర్శి అసెంబ్లీ కన్వీనర్ మాడ పాకుల శ్రీనివాసులు,దర్శి రూరల్ మండల అధ్యక్షులు కాకర్ల నాగ సాయి, రైతులు పాల్గొన్నారు.

# కరువు మండలంగా ప్రకటించాలి



అగ్ని న్యూస్, తర్లుపాడు: తర్లుపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సీపీఎం నాయకులు దగ్గుపాటి సోమయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు తర్లుపాడు తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ వర్షాభావం వల్ల తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయని,వేసిన అన్ని పంటలు ఎండిపోయి లక్షలాది రూపాయలు రైతుల పెట్టుబడులు భూమిలో కలిసిపోయాయని తెలిపారు. వెంటనే తర్లుపాడు మండలాన్ని,మార్కాపురం రెవిన్యూ డివిజన్ మొత్తాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎండిన పంటలను వెంటనే నమోదు చేయాలని, మిర్చికి ఎకరానికి లక్ష రూపాయలు,పత్తి, పొగాకు పంటకు 50వేల రూపాయలు కంది, మినుము, ఆముదాలు తదితర పంటలకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని బుధవారం తహశీల్దారుగా ని కలిసి డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన పైన అన్ని గ్రామాలలో త్రాగునీటి సరఫరా చేయాలని, పశువులకు నీటి తొట్టెలను ఏర్పాటు చేసి పశువుల దాహార్తి తీర్చాలని, ఉచితంగా గడ్డి సరఫరా చేయాలని వెలుగొండ ప్రాజెక్టు ద్వారా కనీసం 10 టీఎంసీలు నీటిని వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తర్లపాడు మండల రైతు సంఘం కార్యదర్శి ఏరువా పాపిరెడ్డి, రైతులు జి. వీరనారాయణ, బి.శ్రీనివాస్ రెడ్డి, కే. దారపు రెడ్డి, దొడ్డ సుబ్బారెడ్డి, సిహెచ్ వెంకటేశ్వర్లు స్థానికమ్మ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కు గ్యారెంటీ పునఃప్రారంభం



అగ్ని న్యూస్, పెద్దారవీడు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ను పార్టీ నాయకులు బుధవారం పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమం దేవరాజుగట్టు గ్రామం నుంచి మెట్టు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గొట్టం శ్రీనివాస్ రెడ్డి,జడ్డా రవి,దండా వెంకటేశ్వర రెడ్డి, లింగాల అబ్రహం,ఇండ్ల రామకృష్ణ రెడ్డి, నక్కా శ్రీను, ఏనుగుల నాగేశ్వరరావు, తోకల ఎల్లయ్య, పటాన్ అబ్దుల్లా సయ్యద్ కాశి మియా,,తిరుమలరెడ్డి వెంకట రెడ్డి, పాముల పోలురాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలు ఆవిష్కరణ



అగ్ని న్యూస్, గిద్దలూరు:వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాచర్ల మండలం ఆకవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలను వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ వెలుగూరి చంద్ర శేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారు రామచంద్రుడు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ శేగు పద్మావతి, సెక్రటరీ కటకం లక్ష్మి ప్రియ, ట్రెజరర్ కటకం తేజస్వి పేదవారికి, పేద విద్యార్థులకు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తనప్రాణాలను సైతం లెక్క చేయకుండా40 రోజులు పైగా అమరణ నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలను అర్పించారని, ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారనిఇలాంటి గొప్ప వ్యక్తి విగ్రహాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆకవీడు జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో విగ్రహాలను ఏర్పాటు చేయడానికి అవకాశం ఇచ్చిన పాఠశాల హెచ్ యం నారు. రామచంద్ర రెడ్డి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అలాగే గిద్దలూరు నియోజకవర్గంలో వనిత క్లబ్ ప్రెసిడెంట్ శేగు పద్మావతి, సెక్రటరీ కటకం లక్ష్మి ప్రియ, ట్రేజరర్ కటకం లక్ష్మి తేజస్వి, పేదవారికి పేద విద్యార్థులకు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా పదవతరగతి విద్యార్థులకుపరీక్ష అట్టలు పంపిణీ చేయడం, నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం, పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించడం పొట్టి శ్రీరాములు,మహాత్మా గాంధీ విగ్రహలు ఏర్పాటుచేయడం అభినందనీయం అని అన్నారు. ఇలాంటి సేవా కార్య క్రమాలు చేస్తున్న వనిత క్లబ్ ప్రెసిడెంట్ శేగు పద్మావతిని బెస్ట్ ప్రెసిడెంట్ గా, వనిత క్లబ్ సెక్రటరీ కటకం లక్ష్మి ప్రియ, బెస్ట్ సెక్రటరీ గా కటకం లక్ష్మి తేజస్వి, బెస్ట్ ట్రేజరర్ గా ఎంపిక చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారు రామచంద్ర రెడ్డి, జిల్లా గవర్నర్ వెలుగూరి చంద్ర శేఖర్, వాసవి జిల్లా వైస్ గవర్నర్ కందగట్ల వెంకటరమణ, క్యాబినెట్ సెక్రటరీ కాల్వ నాగేంద్ర ప్రసాద్, రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్, జోన్ చైర్మన్ ముప్పూరి రాజేశ్వరి, వనిత క్లబ్ ప్రెసిడెంట్ శేగు పద్మావతి, సెక్రటరీ కటకం లక్ష్మి ప్రియ, ట్రేజరర్ కటకం లక్ష్మి తేజస్వి, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఆరవీటి చంద్ర శేఖర్,యూత్ క్లబ్ ప్రెసిడెంట్ సూరే నాగేశ్వరరావు, సర్పంచ్ తలపాటి దేవదానం, ఎంపిటిసి నందం రవి, చైర్మన్ బచ్చిగారి చంద్ర శేఖర్ ఉపాధ్యాయులు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# భూ ఆక్రమణల కేసులలో సమగ్ర విచారణ జరిపి నిందితులను అరెస్ట్ చేయాలి

## - సిట్ టీంతో సమీక్ష నిర్వహించిన ఎస్పీ మలిక గర్గ్

అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లాలో ఇప్పటివరకు నమోదైన నకిలీ డాక్యుమెంట్స్, రబ్బర్ స్టాంప్స్,ఫోర్జరీకి సంబంధించిన 30 కేసులపై ప్రత్యేక దర్యాప్తు టీం (సిట్) బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా కేసుల దర్యాప్తు తీరుతెన్నులు, పురోగతి, నిందితుల అరెస్టు తదితర అంశాలపై పోలీస్ అధికారులను ఆరా తీసి కేసుల సంబంధిత డాక్యుమెంట్స్ ,సీ.డీ ఫైల్స్ క్షుణ్ణంగా పలిశీలించి కేసుల సత్వర చేదింపుకు, పరిష్కారానికి దోహదపడే పలు సూచనలు తెలియజేసారు. ఈ కేసుల్లో జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలు, కేసుల వారీగా నకిలీ డాకుమెంట్స్ గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక ఆధారాలతో పోలీసు, రెవెన్యూ, రిజిస్ట్రార్ వారి సహకారం, సమన్వయంతో దర్యాప్తు చేయాలని, ఇళ్ల స్థలాలు, ప్లాట్లు, భూములపై రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫ్యామిలీ సర్టిఫికెట్, సర్వే రిపోర్ట్, డీకే, డెత్, ఈసీ,ఇతర పత్రాలను సంబంధిత శాఖల ద్వారా వెరిఫై చేసి వాటికి సంబంధించిన యజమానులు, డాక్యూమెంట్లను గుర్తించాలని ఎస్పీ సూచించారు. ఆయా కేసులలో నకిలీ పత్రాలు సృష్టించిన నిందితులను సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేయాలని, దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జిషీట్లు ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కేసులకు సంబంధించిన




ప్రతి డాక్యుమెంట్ వెరిఫికేషన్ జరుగుతున్నదని, పలు నకిలీ డాక్యుమెంట్స్ ను సీజ్ చెయ్యడం జరిగిందని, ఇప్పటివరకు 29 మందిని అరెస్టు చేసినట్లు, కేసులలో దర్యాప్తు వేగవంతం చేసి,మిగిలిన నిందితులను అరెస్టు చేసి శిక్షపడే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిస్బ్ డీస్పీ బి.మరియదాసు,ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామి రెడ్డి, దర్శి డిఎస్పీ అశోక్ వర్ధన్, కనిగిరి డిఎస్పీ రామరాజు, సిట్‌టీం సీఐలు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)




# భూ అక్రమార్కులను త్వరగా అరెస్టు చేయండి

**- కలెక్టర్ దినేష్ కుమార్**

అగ్ని న్యూస్, ఒంగోలు : నకిలీ పత్రాలు, స్టాంప్స్, ఫోర్జరీ సంతకాలతో జరిగిన భూ అక్రమాలలో ముద్దాయిలను త్వరగా అరెస్ట్ చేయవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. భూ అక్రమాలపై ఏర్పడిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సభ్యులతో బుధవారం కలెక్టరేట్లోని తన ఛాంబరులో ఆయన సమీక్షించారు. ఈ అక్రమాలకు సంబంధించి ఇప్పటి వరకు 30 కేసులు నమోదైనట్లు ఎస్.పి. మలికా గర్గ్ ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. వెుత్తం 69 మందిని మద్దాయిలుగా గుర్తించామని, వీరిలో 29 మందిని అరెస్ట్ చేశామని చెప్పారుమిగతా వారి కోసం గాలిస్తున్నామనాన్రు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ముద్దాయిలను త్వరగా అరెస్ట్ చేయవాలనిచెప్పారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. దర్యాప్తు విషయంలోనూ పోలీస్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని అయన స్పష్టం చేశారు. ఈ అక్రమాల వలన నష్టపోయిన వారు ముందుకు వచ్చి పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, ఏ.ఎస్.పి. కె. నాగేశ్వరరావు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్,



ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి. మరియదాసు, ఒంగోలు డి.ఎస్.పి. కె.నారాయణ స్వామి రెడ్డి, దర్శి డి.ఎస్.పి. అశోక్ వర్ధన్, మార్కాపురం డి.ఎస్.పి. వీరరాఘవరెడ్డి, కనిగిరి డి.ఎస్.పి. రామరాజు, జిల్లా రిజిస్ట్రార్, ఒంగోలు తహశీల్దార్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)